అదుపుతప్పి ఆటో బోల్తా...ముగ్గురికి తీవ్ర గాయాలు

ధారుర్ మే10,ప్రభాతవార్త : ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలైన సంఘటన ధారుర్ మండలంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ధారుర్ నుండి వికారాబాద్ వెళ్తున్న ఆటో అర్ధాస్పల్లి గ్రామ సమీపంలో రోడ్డుపై ఆటో అదుపుతప్పి బోల్తాపడింది.సమాచారం అందుకున్న ఎస్ఐ సంతోష్ కుమార్ తన సిబ్బందితో వెంటనే ఘటన స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు.గాయపడ్డ వారికి పోలీస్ వాహనంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోలీసుపై ప్రశంసలు: పోలీసులు అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది ఖాకీ డ్రస్సు...ముఖంలో కాఠిన్యం మాటల్లో మొరటుదనం ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే.కానీ వారిలో కూడా మంచితనం,మానవత్వం ఉంటాయి.ఇందుకు నిదర్శనంగా నిలిచిన ఎస్ఐ సంతోష్ కుమార్,ఇది ఇలా ఉండగా...రాత్రి పగలు అనే తేడా లేకుండా పోలీసుల స్పందన ,సహాయక చర్యలు చేపడుతున్న పోలీసుల శ్రమను గుర్తించిన స్థానికులు హ్యాట్సప్ పోలీస్ అంటూ హర్షం వ్యక్తం చేశారు.స్థానికులే కాదు పోలీసులు చేసిన కృషికి ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి
-ఎస్ఐ అన్వేష్‌రెడ్డి

పెద్దేముల్, మే 10, ప్రభాతవార్త:
వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని ఎస్ఐ అన్వేష్‌రెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో హెల్మెట్ ఉపయోగంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురై కుటుంబం వీధిన పడే అవకాశం ఉందని అన్నారు. ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఒక వేళ ప్రమాదానికి గురైన హెల్మెట్ ధరించడంతో ప్రాణాలు కాపాడుకోవచ్చని, అందుకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు. చిన్న పిల్లలు వాహనాలు నడిపితే అందుకు బాధ్యులైన తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అధికార పార్టీ ఆశావాహుల్లో..ఆ'నందు'లు


హాత్ సే..హాత్ జోడో.. కార్యక్రమంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వడ్ల నందు

-ఎమ్మెల్యే టిక్కెట్ మాకే..అంటూ ధీమా వ్యక్తం
-ఎమ్మెల్యే వ్యతిరేక వర్గానికి మద్దతివ్వనున్న జిల్లా స్థాయి కీలక నేతలు
-ప్రతి పక్షంలో ఏక్ నిరంజన్‌లు

వికారాబాద్, మే 10, ప్రభాతవార్త :
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార బీఆర్ఎస్ పార్టీలో ఆశావాహులు పెరిగిపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో వర్గ విభేధాలు తారా స్థాయికి చేరుకోవడంతో ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం నాయకుల్లో టిక్కెట్టు ఆశించే వారి సంఖ్య పెరిగిపోయింది. గతంలో టిక్కెట్ ఆశించి దూరమైన వారు సైతం తాను అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నానంటూ బాహాటంగా చెప్పేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో వికారాబాద్ ఎమ్మెల్యే టిక్కెట్ మాకే వస్తదంటూ ఆశావాహులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి కీలక నేతలు సైతం ఎమ్మెల్యే వ్యతిరేక వర్గానికి చెందిన నాయకునికే టిక్కెట్టు ఇప్పించే విషయంలో మద్దతివ్వనున్నట్లు ప్రచారం కొనసాగుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాత్రం తనకు టిక్కెట్టు విషయంలో ఎలాంటి సందేహం లేదని, తానే జిల్లాలోని ఇతర నియోజకవర్గాల అభ్యర్థులకు టిక్కెట్టు ఇప్పించే స్థాయిలో ఉన్నానంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని సీఎం కేసీఆర్ పలు సమావేశాల్లో చెప్పడంతో ప్రజల మనస్సులను గెలుచుకునేందుకు ఆశావాహులు పల్లెబాట పడుతున్నారు.

ఓటరు నాడి పట్టే పనిలో ఆశావాహులు

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ 'మీతో నేను' కార్యక్రమంతో నియోజకవర్గంలోని పల్లెలను చుట్టేస్తున్నారు. ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనస్సును గెలుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల మధ్యలో ఉంటూ తనదైన శైలిలో జనాలను ఆకట్టుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో మెజార్టీ గెలుపునకు గెలుపు బాటలు వేసే పనిలో మెతుకు ఆనంద్ నిమగ్నమయ్యారు. బీఆర్ఎస్ పార్టీ ఆశావాహుల్లో ఒకరైన వడ్ల నందు సైతం.. సొంతగా ఫౌండేషన్ ఏర్పాటు చేసుకుని నియోజకవర్గంలోని ప్రజల్లో గుర్తింపు తెచ్చుకునేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువతను ఆకర్షించేందుకు క్రీడా పోటీలు నిర్వహించి, యువతను ఆకట్టుకుంటున్నారు. పలు యువజన సంఘాల వారికి తోచిన సాయం అందించి తనదైన శైలిలో ఓటరు నాడి పట్టేందుకు యత్నిస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని నిరుపేదలు ఎవరైన చనిపోతే వడ్ల నందు ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం అందిస్తున్నారు. పలు కారణాలతో ఆసుపత్రి పాలైన వారికి నేరుగా వెళ్ళి వైద్య ఖర్చులు అందజేసి ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్నారు. వడ్ల నందు ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం నాయకుడు కావడంతో జిల్లా స్థాయి కీలక నేతల మద్దతు సైతం మెండుగా ఉన్నట్లు ప్రచారం కొనసాగుతుంది. దీంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ తనకే వస్తదంటూ వడ్ల నందు బాహాటంగా చెప్పేస్తున్నారు. అదేవిధంగా..అధికార పార్టీ టిక్కెట్టు ఆశించే వారిలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ టి.ఆనంద్ సైతం ఉన్నారు. గత ఎన్నికల సమయంలో పార్టీ టిక్కెట్టు ఆశించి విఫలమయ్యారు. ఈ సారి జిల్లా అధిష్టాన పెద్దలు సహకరిస్తే తనకే టిక్కెట్టు వచ్చే అవకాశం ఉందంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జనంలో గుర్తింపు తెచ్చుకునేందుకు పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. వృత్తిరిత్యా వైద్యులు కావడంతో...రక్తదాన శిభిరాలు, వైద్య శిభిరాలు నిర్వహించి ఓటరు నాడి పట్టే పనిలో డాక్టర్ టి.ఆనంద్ నిమగ్నమయ్యారు.

ప్రతిపక్ష పార్టీల్లో ఏక్ నిరంజన్‌లు

వికారాబాద్ నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ధీటుగా ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు గట్టి పోటీ ఇవ్వనున్నట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీలో ఆశావాహులు ఎక్కువ ఉండటంతో..ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులకు అదే సదావకాశంగా మారే అవకాశం ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ కే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ లభించనుంది. పార్టీలో ఇదివరకు ఉన్నట్లు పోటీ లేకపోవడంతో గడ్డం ప్రసాద్ కుమార్ కు కాంగ్రెస్ టిక్కెట్టు ఖాయం అని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో టిక్కెట్టు విషయమై ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో నియోజకవర్గంలోని ప్రతి పల్లెను మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ చుట్టేస్తున్నారు. గడప గడప కు ప్రసాద్‌కుమార్, హాత్ సే..హాత్ జోడో, రైతు డిక్లరేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించి పల్లె ప్రజలకు ప్రసాద్ కుమార్ చేరువయ్యారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా..విజయ దుందుబి మోగించేందుకు సిద్దంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సైతం పిలుపునిస్తున్నారు. ముఖ్యంగా వికారాబాద్‌లో చేపట్టిన ధరణి దీక్షకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆహ్వానించి కార్యకర్తల్లో మంచి ఊపు తీసుకువచ్చారు. దీంతో తనదైన శైలిలో ముందస్తుగానే ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటరు నాడి పట్టే పనిలో ప్రసాద్‌కుమార్ నిమగ్నమయ్యారు. అదేవిధంగా బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ టిక్కెట్ విషయంలో తనకు ధోకా లేదంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. 5 సార్లు ఎమ్మెల్యేగా, 2 సార్లు మంత్రిగా పదవులు చేపట్టిన చంద్రశేఖర్‌కు బీజేపీ టిక్కెట్టు రావడం ఖాయం అంటూ పార్టీ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. వికారాబాద్ అసెంబ్లీ స్థానానికి అనుభవం కలిగిన నాయకుడు లభించడంతో బీజేపీ పార్టీ శ్రేణుల్లో కొత్త ఊపు సంతరించుకుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విధంగా ప్రతిపక్ష పార్టీలో టిక్కెట్ విషయంలో పోటీ లేకపోవడంతో ఏక్ నిరంజన్ లుగా వీరి పేరు మారుమ్రోగుతుంది. టిక్కెట్ల మాట ఎలా ఉన్నా..త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ గడ్డపై ఏ పార్టీ జెండా ఎగరనుందో...ఓటరు మహాశయులు ఏ పార్టీ అభ్యర్థికి మద్దతిస్తారో కొన్నాళ్లు వేచి చూడాల్సిందే.

డప్పు దరువు కార్యక్రమంలో డాక్టర్ టి.ఆనంద్

జిల్లాలో టెన్త్ పరీక్షల్లో 90.72శాతం ఉత్తీర్ణత
-ఫలితాల్లో బాలికలదే పై చేయి..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 10, ప్రభాతవార్త
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పదవతరగతి పరీక్షల ఫలితాల్లో 90.72శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి పదవతరగతి ఫలితాలను ప్రకటించారు. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు సంబంధించి పదవతరగతి ఫలితాల వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి వివరించారు. జిల్లా వ్యాప్తంగ 886 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2023లో జరిగిన పదవతరగతి పరీక్షలకు జిల్లాలో 43,319మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. వీరిలో 39,299మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులలో బాలురు 22,224మంది, వీరిలో 19,802 మంది (89.10శాతం) ఉత్తీర్ణులు అయ్యారు. పరీక్షలకు హాజరైన బాలికలు 21,095 మంది ఉండగ, వీరిలో 19,497 మంది బాలికలు (92.42శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగ ఉత్తీర్ణతలో బాలికలదే పై చేయిగా నిలిచారు. ఇక జిల్లా వ్యాప్తంగ విద్యార్థులలో 10/10 జిపిఎ సాధించిన వారిలో 1099మంది ఉన్నట్లు డిఇఒ విజయకుమారి వివరించారు.

ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్

- తహసీల్దార్ కార్యాలయం మరమ్మతుకు రూ.3లక్షలు మంజూరుకై ఆదేశాలు
- ప్రభుత్వ ఉద్యోగం దేవుడిచ్చిన వరం : కలెక్టర్
- కలెక్టర్ సందర్శనలో అధికారులకు ప్రశంసలు

మైల్వార్‌లో పర్యటిస్తున్న కలెక్టర్

బషీరాబాద్,మే 10,ప్రభాతవార్త:
వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి బుధవారం నాడు బషీరాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మైల్వార్ గ్రామాన్ని సందర్శించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.మైల్వార్‌లో క్రిమిటోరియం,వైకుంఠధామం,క్రీడా ప్రాంగణం, పల్లెప్రకృతి వనాలను పరిశీలించారు.అనంతరం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అక్కడి బషీరాబాద్ చేరుకొని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయంలో అధికారుల పనితీరును ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు.అనంతరం అధికారులతో మట్టాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.వర్షాకాలంలో నీరు కురవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలపటంతో కార్యాలయం మరమ్మత్తులకు 3లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎలాంటి సమస్యలు లేకుండా సక్రమంగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు ప్రశంసించారు.కలెక్టర్ వెంబడి తహశీల్దార్ వెంకట్ స్వామి,డిటి వీరెష్ బాబు,ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి,ఎంపిపి కరుణ,పిఎసిఎస్ చైర్మన్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అధికారులు ఉన్నారు.

మన ఊరు-మనచరిత్రకు అపూర్వస్పందన
-తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరిశంకర్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : డిగ్రి చదువుతున్న విద్యార్థుల చేతులతో తెలంగాణ గ్రామాల చరిత్ర లిఖించబడడం అద్వితీయమైనదని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు.తాము పుట్టి పెరిగిన గ్రామాల చరిత్రను తామే రాసుకోవడం కన్నా మించింది.లోకంలో మరొకటి లేదన్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మన ఊరు-మనచరిత్ర కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోందని తెలిపారు.బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులతో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ ముఖాముఖిగా మాట్లాడారు...గ్రామాల చరిత్రను ఏ విధంగా రాయాలో చారిత్రక ఆధారాలను ఏవిధంగా వెలికి తీయాలో విద్యార్థులకు వివరించారు.గ్రామాల్లోని సామాజిక జీవన స్థితిగతులను ఉన్నది ఉన్నట్లుగా రాయాలన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణకు ముందు,తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత గ్రామాల ముఖచిత్రాన్ని యథావిధిగా లిఖించాలన్నారు. చారిత్రక,సామాజిక,ఆర్థిక రాజకీయ,వ్యవసాయిక,విద్యా,సాహిత్య,సాంస్కృతిక అంశాలన్నింటిని ఆయా గ్రామాల చరిత్రలో పొందుపరచాలని విద్యార్థులకు తెలిపారు.గ్రామచరిత్ర రాయడానికి వెళ్లినప్పుడు, సమాచారాన్ని సేకరిస్తున్నప్పుడు విద్యార్థులు ఏ రకమైన అనుభూతిని పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు.మన ఊరు మన చరిత్ర జిల్లా కో ఆర్డినేటరు ఎస్.లక్ష్మణ్ మాట్లాడుతూ.... వికారాబాద్,తాండూరు,కొడంగల్,పరిగి,డిగ్రీ కాలేజీల విద్యార్థులు ఇప్పటికి 80 గ్రామాల చరిత్రను పూర్తి చేశారని జూలూరుకు నివేదికను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ కాలేజీ ప్రిన్సిపల్ మల్లయ్య,కళాశాల అధ్యాపకులు నర్సంహారెడ్డి,ప్రకాశ్,తదితరులు పాల్గొన్నారు.

మంగళపల్లిలో గౌడ సంక్షేమ భవన నిర్మాణం

ఆమనగల్లు, మే10, ప్రభాతవార్త:
ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో బుధవారం గౌడ సంక్షేమ భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, బాలాజీసింగ్, తల్లోజు ఆచారి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆయిలు అశోక్‌కుమార్‌గౌడ్‌తో కలిసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈసంధర్భంగా ఎంపి, ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. సామాజికంగా గౌడ సమాజం ఎంతో చైతన్యవంతులయ్యారని, వారి తోడ్పాటుకు తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈసంధర్భంగా ఎంపి రాములు గౌడ సంక్షేమ భవన నిర్మాణానికి రూ. 10లక్షలు ప్రకటించారు. జైపాల్‌యాదవ్, తల్లోజు ఆచారి తమవంతుగా నిధులకు తోడ్పాటునందిస్తానని హామి ఇచ్చారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు భీమా సౌకర్యం కల్పించిందన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇవే కాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ గౌడ సామాజిక వర్గానికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, పత్యనాయక్, యాదిలాల్, అర్జున్‌రెడ్డి, సరితపంతునాయక్, రమేశ్‌నాయక్, మల్లేశ్‌నాయక్, గౌడ సంఘం నేతలు లింగంగౌడ్, అల్లాజీగౌడ్, చరమందరాజు, చారగొండ ఎంపిపి విజేందర్‌గౌడ్, ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, రమేశ్ గౌడ్, ఏ రామస్వామి, రామస్వామి, నర్సింహ్మాగౌడ్, కృష్ణయ్యగౌడ్, రామస్వామి గౌడ్ పాల్గొన్నారు.

గౌడ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

పేదలకు వైద్యం అందించటానికే బస్తీ దవాఖానాలు

-మంత్రి సిహెచ్ మల్లారెడ్డి
-హకీంపేట్,సింగాయిపల్లి గ్రామాల్లోఒపెన్ జిమ్,బస్తీదావాఖానా,సిసి రోడ్లు ప్రారంభం
-చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ

.బస్తీదావాఖానాను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పాల్గొన్న ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు, తదితరులు

శామీర్‌పేట, మే 10, ప్రభాతవార్త
పేదలకు వైద్యం అందించాలన్న లక్ష్యంతో బస్తీ దావాఖానాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, మెరుగైన ఆరోగ్యసేవలు అందించటానికి కృషి చేస్తుందని, అదే విధంగ యువత, విద్యార్థుల,ప్రజల కోసం ఒపెన్ జిమ్‌ను ప్రారంభించినట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్, సింగాయిపల్లి గ్రామాలలో (8,9వార్డులలో) బస్తీ దావాఖానాను, సిసి రోడ్లను, ఒపెన్ జిమ్‌ను మంత్రి విచ్చేసి ప్రారంభించారు. 10లక్షల రూపాయలతో ఒపెన్ జిమ్, 13లక్షల రూపాయలతో బస్తీ దావాఖానా, 20లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణం వాటిని మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్, ఆరోగ్య శాఖమంత్రి హరీశ్‌రావు, మున్సిపల్ మంత్రి కెటిఆర్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని సుమారు 10వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో పేదలకు ఉచితంగ మెరుగైన వైద్యం, మందులు అందించటానికి బస్తీదావాఖానాలను,పల్లెదావాఖానాలను ఏర్పాటు చేయటంతో పాటు వైద్యులు, మందులు అందుబాటులో ఉంచటానికి చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. హకీంపేట్,సింగాయిపల్లి గ్రామాల ప్రజలు బస్తీదావాఖానాను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యసేవలు పొందాలని సూచించారు. అల్వాల్‌లో వెయిపడకల హాస్పిటల్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. యువత, విద్యార్థులు, ప్రజల కోసం వ్యాయామం చేసుకోవటానికి ఒపెన్ జిమ్‌ను ప్రారంభించటం జరిగిందన్నారు. తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది అందరు కలిసి సైనికుల్లా పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. వివిధ వార్డులలో కనీస సౌకర్యాలు తీర్చటానికి డ్రైనేజీ, రోడ్లు, పలు అభివృద్ధి పనులు చేపట్టటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కమిషనర్ జైతురామ్‌నాయక్, కౌన్సిలర్ కె.సురేశ్, పి.నర్సింగ్‌రావుగౌడ్, ఇ.ఉమశ్రీనివాస్, యాదమ్మనర్సింగ్, టి.హరిబాబు, కె.నర్సింగ్‌రావు, పి.పాండు, బి.రాజుయాదవ్, జి.లక్ష్మికృష్ణారెడ్డి, కె.ఉమఅంజనేయులు, కోఆప్షన్‌సభ్యులు, డిఇ సునిత, ఎఇ, మాజీ ఎంపిపిలు నాలిక యాదగిరి, బి.చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, మున్సిపాల్టీ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి మాజీ చైర్మన్ వి.సునిత, సంబంధిత పలువురు అధికారులు, సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

..చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ..మంత్రి
..విగ్రహా దాత చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్,సింగాయిపల్లి గ్రామంలో తెలంగాణ సాధన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ఆవిష్కరించారు. విగ్రహ దాత, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు చేయూత నందించి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సుమారు 90వేల రూపాయలు హెచ్చించి ఏర్పాటు చేయటం జరిగింది. తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావును మంత్రి మల్లారెడ్డి అభినందించారు. దీనిలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సాధించుకునేంత వరకు పోరాడతాం

- రౌండ్ టెబుల్ సమావేశంలో వైస్సార్‌టీపీ పార్టీ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం
- షాద్‌నగర్‌లో రౌండ్ టెబుల్ సమావేశానికి హాజరైన ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు

షాద్‌నగర్, మే 10, (ప్రభాతవార్త) :
తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 ఎన్నికల ప్పుడు వాగ్దానం చేసిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను ఎన్నికల తర్వాత పూర్తిగా విస్మరించారని వైస్సార్ టీపీ పార్టీ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం మండిపడ్డారు. షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధికి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఎట్టి పరిస్థితుల్లో నిర్మించాల్సిందేనని, దానిని సాధించేంత వరకు పోరాడుతామని ఆయన అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ టీపీ పార్టీ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్, తెలంగాణ లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని తీర్మాణం చేశారు. అందులో భాగంగా ఈ నెల 21న అఖిల పక్షం ఆధ్వర్యంలో మహాధర్నా చేపడుతామని, నియోజకవర్గ వ్యాప్తం అన్ని మండలాల నుంచి పార్టీలక అతీతంగా నాయకులు, రైతులు తదితరు భారీగా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. వరకు ఈ సందర్భంగా ఎం.డి. ఇబ్రహీం మాట్లాడుతూ... షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట తప్పి ఇక్కడి రైతులను, ప్రజలను నిలువునా ముంచారని ఆయన అన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే ఎంతో మంది రైతులకు వ్యవసాయానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందుతుందని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో కేవలం ఇక్కడి ఓట్ల కోసమే వాగ్దానాలు చేశారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి, మాట్లాడుతూ... గత ఎన్నికల కంటే ముందు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కట్టక పోతే ప్రజలను ఓట్లు అడగమని ప్రకటనలు చేసిన అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు గత ఎన్నికల్లో రిజర్వాయర్ నిర్మాణం పేరు చెప్పి ఓట్లు దండుకున్నారని విమర్శించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కుర్చి వేసుకొని కడతానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు నిర్మాణ పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అసెంబ్లీలో ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. సాగునీటి రంగంపై ఆధారపడిన నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తేనే సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్పందించి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టును నిర్మించకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వ

ప్రజాధనం దుర్వినియోగం చేసిన కీసర సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కీసర,మే10,ప్రభాతవార్తః

అవినీతి చేసిన కీసర సర్పంచ్ నాయకపు మాధురిపై డిఎల్‌పిఓ స్మిత ఇచ్చిన రిపోర్టు ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఓ పద్మజారాణిని బుదవారం కీసర బిజేపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌రెడ్డి కోరినట్టు విలేఖరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వెంకట్ అండ్ సౌండ్,అంగన్‌వాడీ పెయింటింగ్,ఎలక్ట్రికల్ అండ్ గూడ్స్,చిల్లర ఖర్చులపై అవినీతి జరిగిందని చేసిన ఫిర్యాదుపై డిఆర్‌డిఓ విచారణ చేశారన్నారు.పైన అంశాలకు సంబంధించిన ఆర్‌టిఐ ద్వారా డిఎల్‌పిఓ ఇచ్చిన బిల్లుల రిపోర్టు నివేదికను డిఆర్‌డిఓకి ఇవ్వడం జరిగిందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.వీటన్నింటికి 17 లక్షల 62 వేల 624 రూపాయలు ఇష్టానుసారంగా ఖర్చు చేశారని,స్టాక్ రిజిస్టరు కూడ మెయింటనెన్స్ చేయలేదన్నారు.పైన తెలిపిన మూడింటిలో 4 లక్షల 18 వేల 985 రూపాయలు మాత్రమే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ గూడ్స్ ఆర్‌టిఏ రిపోర్టు ద్వారా ఇచ్చిన కోటేషన్ బిల్లులను డిఆర్‌డిఓకి ఇవ్వడం జరిగిందన్నారు.ఆడిట్ రిపోర్టులో ఖర్చులకు సంబందించి కచ్చా బిల్లులు,జిఎస్‌టి,కోటేషన్,టెండర్ లేనివి చట్ట ప్రకారం బిల్లులు చెల్లిం చలేదని ఇచ్చారన్నారు.ఆడిట్‌లో 16 లక్షల 44 వేల 149 రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు డిఆర్‌డిఓ,డిఎల్‌పిఓ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా వీటన్నింటిలో ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు.కావున సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బోగారం,కరీంగూడ గ్రామాలలో తడి,పొడి చెత్తపై అవగాహన

తడి చెత్త,పొడి చెత్తపై కరీంగూడ,బోగారం గ్రామాలలో అవగాహన కల్పిస్తున్న సర్పంచ్‌లు కౌకుట్ల గోపాల్‌రెడ్డి,కవిత జైహింద్‌రెడ్డి

కీసర,మే10,ప్రభాతవార్తః

మండలంలోని కరీంగూడ,బోగారం గ్రామాలలో సర్పంచ్‌లు కౌకుట్ల గోపాల్‌రెడ్డి,సుంకరి కవిత జైహింద్‌రెడ్డిల ఆద్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 సర్వేలో భాగంగా ప్రతి ఇంటి నుండి తప్పకుండా తడి చెత్త,పొడి చెత్తపై అవగాహన కల్పిస్తూ గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇవ్వటానికి గాను ఇంటింటి అవగహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటిలో ఏర్పడిన తడి చెత్త,పొడి చెత్తను వేరు చేస్తూ చెత్త సేకరణ సిబ్బందికి అందిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు.గ్రామాలలో గ్రామం యొక్క మాపింగ్ ఏర్పాటు చేసి వ్యక్తిగత ఇంకుడు గుంతల ఏర్పాటు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్‌రెడ్డి,ఉష,వార్డు సభ్యులు దుర్గాదేవి,సీసీలు సుదర్శన్,సంతోష్‌కుమార్,రామనారాయణ,విజయ్‌మోమన్,సూర్య,బోగారం ఉపసర్పంచ్ రాంశట్టి జానకిరాం,ఎంపిటిసి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం

పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కౌన్సిలర్ దంపతులు.

షాద్‌నగర్, మే 10, (ప్రభాతవార్త) :

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలీపూర్ గ్రామానికి చెందిన సింగపాగ రమేష్ లలిత దంపతుల కుమార్తె వివాహానికి బుధవారం షాద్‌నగర్ మున్సిపల్ 6వార్డు కౌన్సిలర్ లతాశ్రీశైలంగౌడ్ దంపతులు ఆర్థిక సహాయం అందజేశారు. పేదింటి ఆడపిల్ల వివాహానికి తమ వంతుగా రూ.11 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని కౌన్సిలర్ దంపతులు తెలిపారు. సోలీపూర్ గ్రామానికి చెందిన నిరుపేద రమేష్,లలిత దంపతులు ఆర్థిక స్థోమతతో కూతురి పెళ్లి చేయడానికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కౌన్సిలర్ దంపతులు వారిని తమ ఇంటికి పిలిపించుకొని తమ వంతు సహాయంగా తక్షణమే రూ.11వేలను అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద దంపతులు మాట్లాడుతూ... తమ ఆర్థిక పరిస్థితిని గమనించి తమకు ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్ లతాశ్రీశైలం గౌడ్ దంపతులకు ధన్యావాదాలు తెలిపారు.

కేశవరంలో రైతుబజార్, బిటి రోడ్డు ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

కేశవరంలో రైతుబజార్‌ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి వి.హరికమురళీగౌడ్, సర్పంచు, ఎంపిటిసి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, వలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు

శామీర్‌పేట, మే 10, ప్రభాతవార్త

కేశవరం గ్రామంలో రైతుబజార్‌ను, బిటి రోడ్డును రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ప్రారంభించారు. ఆ తరువాత సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బుధవారం సాయంత్రం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలో సుమారు 25లక్షల రూపాయలతో నిర్మించిన రైతుబజార్‌ను, 81లక్షల రూపాయలతో బిటి రోడ్డు (రినోవేషన్)ను మంత్రి ప్రారంభించారు. ఆ గ్రామంలో 10లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హరికమురళీగౌడ్, గ్రామ సర్పంచు యు.జ్యోతిబాల్‌రాంగౌడ్, ఎంపిటిసి జి.హన్మంతరెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు జి.హరిమోహన్‌రెడ్డి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, పలువురు గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్,హెచ్‌ఎం అనిత,కౌన్సిలర్ రవీందర్

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

-యూత్ డిక్లరేషన్‌తో ప్రజల్లోకి
-మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్
-పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పలువురు జిల్లా నాయకులు
-మంత్రుల తీరును ఖండిస్తూ చర్చలకు సిద్ధమా అంటూ సవాలు చేసిన కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 10, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగ ఇక కాంగ్రెస్ పార్టీ గడప గడపకు యూత్ డిక్లరేషన్‌తో పాటు 14అంశాలతో వెళ్లనున్నట్లు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ప్రకటించారు. నగరంలో జరిగిన ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ సభను విజయవంతం చేసిన జిల్లాకు చెందిన యువతకు, కాంగ్రెస్ శ్రేణులకు ఆయన దన్యవాదాలు తెలియజేశారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ జిల్లా విలేకరుల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు లబ్ది చేకూరేలా యువ సంఘర్షణ సభలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ సమక్షంలో టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించటం జరిగిందని, దీనిని ఎన్నికల మెనిఫేస్టోలో పొందుపర్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని తపపకుండ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ పక్షాన జిల్లా ప్రజలకు హామీ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. యూత్ డిక్లరేషన్ ప్రకటించిన దాన్ని ప్రతి ఇంటికి కాంగ్రెస్ శ్రేణులు వెళ్లి వివరించటం జరుగుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు గౌరవ పెన్షన్, అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారుల త్యాగాలకు గుర్తింపు, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 2లక్షల ఉద్యోగాల భర్తీ, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ప్రతి ఏడాది జూన్ 2నాటికి ప్రభుత్వ

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పలువురు జిల్లా నాయకులు

ఉద్యోగాలు, రూ.4వేల నిరుద్యోగ భృతి, టిఎస్‌పిఎస్ ప్రక్షాళన, నిరుద్యోగ నిర్మూలన, స్థానిక యువతకు ప్రాధాన్యత, యూత్ కమిషన్ ఏర్పాటు, గల్ఫ్ కార్మికుల సంక్షేమం, ఫీజురియంబర్స్‌మెంట్, మెరుగైన ఉన్నత విద్య, రాష్ట్రంలో మరో 4ఐఐఐటిలు, పోలీసు,ఆర్టీసి ఉద్యోగుల పిల్లల కోసం రెండు విశ్వవిద్యాలయాలు, విద్యార్థినీలకు ఫ్రీ స్కూటీల పంపిణీ అందించటంతో పాటు అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని ఆయా అంశాలతో ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ వెళుతుందని అన్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ పర్యటనను మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు విమర్శలు చేయటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు, ఆమెను టూరిస్ట్ లు అని అనటం, గాంధీ కుటుంబసభ్యులు దేశానికి సేవలు అందించారని, త్యాగాలు అందించారని వారిని విమర్శించే స్థాయి మీది కాదని ఎద్దేవా చేశారు. మరీ సిఎం కెసిఆర్ మహారాష్ట్ర, కర్ణాటక ఇతర రాష్ట్రాలకు వెళ్లితే కెసిఆర్ కూడ టూరిస్ట్ అవుతారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో తెలంగాణను వ్యతిరేకించిన మంత్రి తలసాని ఉండటం శోచనీయమని, కెటిఆర్, తలసాని చర్చలకు సిద్ధమా అంటూ డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ సవాల్ విసిరారు. మరీ కర్ణాటక ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఎందుకు పోటీ చేయలేదని దీని వల్ల బిజెపితో బిఆర్‌ఎస్ లోలోపల కలిసిపోతుందని స్పష్టం అవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చె ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో రానున్నది ఇక కాంగ్రెస్ ప్రభుత్వాలు అని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. వరంగల్‌లో రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్, హైదరాబాద్‌లో ప్రియాంకగాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించటం కాంగ్రెస్‌పార్టీ అధికారం దిశగా ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వ తీరుపై పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనతో పాటు విమర్శలు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై పలువురు నాయకులు విమర్శలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు శివ్వారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, భూపతిరెడ్డి, చంద్రశేఖర్, ప్రభాకర్, సంతోష్‌రెడ్డి, మీనస్‌మేరి, హుస్సేన్, నిజాం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 10, ప్రభాతవార్త

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములలో, దేవాదాయభూములలో స్థానికేతరులు కబ్జాలు చేసి గుడిసెలు వేస్తున్నారని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను దేవరయాంజాల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు విచ్చేసి జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దేవరయాంజాల్‌లోని ప్రభుత్వ భూములు, దేవాదాయ, ధర్మాదాయశాఖకు సంబంధించిన భూమి సర్వేనెంబర్లు 639,640లలో సుమారు 15ఎకరాల భూమి, 709సర్వేనెంబరులో సుమారు 12ఎకరాల భూమి ఉన్నట్లు, ఆయా భూముల్లో స్థానికేతరులు విచ్చేసి గుడిసెలు వేశారని, కొందరు ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని అన్నారు. అయితే విద్యుత్ అధికారులు విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేశారని, మున్సిపల్ అధికారులు వీధి దీపాలు కూడ ఏర్పాటు చేశారని, కొత్తగా విద్యుత్ మీటర్లు కూడ తీసుకోవటానికి ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి పలు సార్లు ప్రభుత్వ భూముల, దేవాదాయ భూములను కాపాడాలని పలుసార్లు కలెక్టరేట్‌లో ప్రజావాణిలో, మున్సిపల్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని, చర్యలు తీసుకోలేదని కలెక్టర్‌కు వివరించటం జరిగిందని వారు అన్నారు. కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను, దేవాదాయశాఖ భూములను కాపాడాలని కలెక్టర్‌ను కలిసి కోరటం జరిగిందని తూంకుంట

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రభుత్వ, దేవాదాయ భూములలో కబ్జాలపై ఫిర్యాదు చేసిన దృశ్యం

మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వలందాసు మురళీగౌడ్, ఓబిసి సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ, కిసాన్‌సెల్ అధ్యక్షులు పి.ధర్మారెడ్డి, యూత్ అధ్యక్షులు జగదీశ్‌గౌడ్, పలువురు పాల్గొని పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కూడ కలిసినట్లు వారు తెలిపారు. వారు సానుకూలంగ స్పందించినట్లు తెలిపారు. అదే విధంగ ఘన్‌రాక్‌లోని విద్యుత్ ఎస్ఇ కార్యాలయంలో విద్యుత్ ఎస్‌సిని కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

అంధత్వ నివారణకే కంటివెలుగు : ఎమ్మెల్యే

నర్సాపూర్, మే 10.ప్రభాతవార్త: అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దచింతకుంట గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలను నివారించేందుకుగాను ఈ కంటి వెలుగు కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమానికి మంచి స్పందన లబిస్తుందని ఇప్పటికే 90 శాతం వరకు పూర్తయ్యిందని తెలిపారు. ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదనరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకట్ నర్సింగరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్,గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్, నాయకులు పంబళ్ళ బిక్షపతి ,కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

కొల్చారం, మే 10 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన సునీత, నర్స నాయక్ దంపతుల కుమార్తె అనిత వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి బుధవారం పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి సిద్ధిరాంరెడ్డి, బూత్ అధ్యక్షులు జనార్ధన్ గౌడ్, సత్యనారాయణ, ఒగ్గు మహేష్ యాదవ్, అందోల్ రాములు యాదవ్, గ్రామ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కొల్చారంలో 89 శాతం ఉత్తీర్ణ

కొల్చారం, మే 10 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మంగళవారం వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 89 శాతం ఉత్తీర్ణత సాధించింది. కళాశాల నుండి మొత్తం 116 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 104 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరైన 130 మంది విద్యార్థుల్లో 63 మంది (48 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి

కొల్చారం, మే 10 ప్రభాతవార్త: ఈ నెల 11న సంగారెడ్డిలో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాతూరి దయాకర్‌గౌడ్ కోరారు. బుధవారం పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నట్టేట ముంచిన కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పులుపునిచ్చారు. పరీక్షల పేరుతో లీకేజీలు చేపడుతూ నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌లో అధిక సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు, నిరుద్యోగులు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షులు జంగంగారి శ్రీకాంత్‌గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బసన్నగారి నాగరాజుగౌడ్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఖలీల్, కిష్టాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జి వడ్ల చంద్రశేఖర్, కొంగోడ్ గ్రామ బూత్ అధ్యక్షులు వంజరి ఏగొండ, నాయిని జలాల్‌పూర్ గ్రామ బూత్ అధ్యక్షులు కీసరి భూమాగౌడ్, రాంపూర్ బూత్ అధ్యక్షులు డాకం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు, మే 10, ప్రభాతవార్త: దేశంలో పురాతనం నుంచి హోమియోపతి అయుర్వేదిక్ ముందుకు తీసుకొచ్చారని మనం అందరం భావితరాలకు అందించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అద్వైత అయుర్వేదిక్ హోమియోపతి అసుపత్రి సహకారంతో ఉచిత అరోగ్య మెగా హెల్త్ క్యాంపు నిర్వహించగా ఆమె ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు.ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. హోమియోపతి మందులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ప్రజలు అరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అరోగ్యానికి పెద్ద పీట వేస్తుందన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ శ్రీనివాస్, ఎల్లయ్య, ఎంపిటిసి జ్యోతిచంద్రం, ఉప సర్పంచ్ కుమార్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు చికిత్స చేసేందుకు ఉపయోగం

శామీర్‌పేట మే10,ప్రభాతవార్త : నాన్ హీలింగ్ డయాబెటిక్ ఫుట్ అల్సర్ ఉన్న రోగులను చికిత్స చేసేందుకు ఉపయోగించే తమ అల్లోజెనిక్ మెసెన్కైమల్ స్ట్రోమల్ సెల్ ప్రొడక్ట్ క్యాండిడేట్ స్టెంప్యూసెల్ డిఎఫ్‌యు ఇంజెక్షన్‌ను మదింపు చేసేందుకు నిర్వహించే మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌లో రోగుల నమోదు పూర్తయింది.ఈ విషయాన్ని మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్ (ఎంఈఎంజీ) గ్రూప్ కంపెనీ అయిన స్లెంప్యూటీక్స్ రీసెర్చ్ ప్రకటించింది.అల్సర్ ఉన్న స్థానాన్ని బట్టి ఈ ఇంజెక్షన్‌ను ఇంట్రామస్కులర్, ఇంట్రాడెర్మల్,సబ్కటానియస్ మార్గం ద్వారా ఇస్తారు.మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌కు డిసిజిఐ ఆమోదం తెలిపిందని వెల్లడించింది.

15న మండల స్థాయి క్రీడా పోటీలు

చిన్నశంకరంపేట, మే 10, ప్రభాతవార్త: మండలస్థాయి క్రీడాపోటీలను ఈ నెల 15,17వ తేదీవరకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కబడ్డీ, వాలిబాల్,ఖోఖో, అథ్లేట్స్ ఆటలు ఆడే క్రీడాకారులు తమ వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శుల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న జట్లను పంచాయతీ కార్యదర్శి ఎంపీక చేసి మండల స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లను జిల్లా స్థాయిలో ఆడటానికి పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు. ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, ఎస్ఐ పోచయ్య, వివిధ ప్రభుత్వ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలపై విమర్శలు మానుకోవాలి

గజ్వేల్, మే 10 (ప్రభాతవార్త): కాంగ్రెస్ నాయకులపై మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేస్తున్న వ్యాఖ్యలు సరైనవి కావని గజ్వేల్ మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శలు చేయడం పద్ధతి కాదన్నారు. మంత్రి హోదాలో ఉండి కాంగ్రెస్ పార్టీ నేతలను వాడు వీడు అని మాట్లాడడం ఎంత వరకు సమంజసమన్నారు. మంత్రి పదవి కోసం ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్ళడం అతని నైజం అన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోరాటం చేస్తే వారికి అండగా నిలిచిన కాంగ్రెస్ నేతలను విమర్శించడం భావ్యం కాదన్నారు. రానున్న రోజుల్లో బిఆర్‌ఎస్ పార్టీ పతనం ఖాయమని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

మర్కుక్, మే 10 (ప్రభాతవార్త): ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని దామరకుంట, మర్కుక్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు మాట్లాడుతూ మద్దతు ధర కల్పిస్తూ రైతులకు అందుబాటులో ఉండేందుకే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన 15 రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని సూచించారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని గుర్తుచేశారు. ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యం విక్రయించి రైతులు మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, మర్కుక్ సర్పంచ్ భాస్కర్, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి

చిన్నకోడూరు, మే 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని అయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా మంత్రి హరీష్‌రావు సహకారంతో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఏపిఎం మహిపాల్ తెలిపారు. మండల పరిధిలోని పెద్దకోడూరు, అల్లీపూర్, మైలార

హరితశోభితం చేసి...మానవాళిని కాపాడదాం

-మొక్కలకు నీళ్లుపోసిన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామలో మొక్కలకు నీళ్లు పోస్తున్న సర్పంచ్ తదితరులు

నందిగామ మే10,ప్రభాతవార్త :

పచ్చధనంతో కూడిన ప్రాణవాయువునిచ్చే మొక్కలను సంరక్షించి మానవ ,జంతుజాలాన్ని కాపాడుదామని నందిగామ సర్పంచ్,జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు.నందిగామ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడినడ సర్పంచ్లు,ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులతో కలిసి శ్రమధానం చేశారు.గత ఏడాదిలో హరితహారం కార్యక్రమంలో భాగంగా షాద్నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ నాటిన మొక్కలను పాదులు తీసి నీళ్లు పోశారు.ఎమ్మెల్యే ఆశీస్సులతో నందిగామను హరిత శోభితం చేసి నందన వనంలా తీర్చిదిద్దుతామన్నారు.పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పెట్టుకొని వేసవి కాలంలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాండ్ర గోపాల్ రెడ్డి,అడ్వకేట్ విక్రం శర్మ,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,సర్పంచ్లు జెట్టావత్ రాజు నాయక్ ,జెట్టకుమార్,ఎనుగొండ రమేష్ గౌడ్,చంద్రారెడ్డి,గొవిందు అశోక్,స్వామి,షాద్నగర్ ఎఎంసి డైరెక్టర్ విస్లావత్ గోపాల్,నాయకులు కిషన్ నాయక్ ,గోవు నర్సింలు యాదవ్,ఆవుల ఆంజనేయులు,నేరెళ్ల బాల్ రెడ్డి,తుప్పుడు నర్సింలు,ఈశ్వర్,రియాజ్,కోర్న నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

జిల్లెడు చౌదరిగూడ, మే 10,(ప్రభాతవార్త):

గ్రామ స్థాయిలో పని చేస్తున్న వీఆర్ఏల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరుతు బుదవారం వీఆర్ఏలు తహసీల్దారు విజయ్ కుమార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని వారు పెర్కొన్నారు. గ్రామాల్లోనే ఉంటు తమ విధులు సమయస్ఫూర్తితో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పనులు చేస్తున్నప్పటికి తమ సమస్యలను పరిష్కరించడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలలో వీఆర్ఎలు రామస్వామి, రాజు, ధశరథం, లక్ష్మినారాయణ, తదితరులు ఉన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి మే10,ప్రభాతవార్త :

సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావ్పేట గ్రామానికి చెందిన మంజులకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 24వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును వారి భర్త శంకరప్పకి అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావు పేట సర్పంచ్ కంచె హైమావతి రమేష్,చౌదర్పల్లి సర్పంచ్ చంద్రయ్య, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో చీఫ్ మినిస్టర్ కప్

తలకొండపల్లి మే10,ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశానుసారం చీఫ్ మినిస్టర్ కప్ -2023 మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడతాయని ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ లలిత జ్యోతయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పోటీలలో పాల్గొనే వారి వయస్సు 15 నుండి 36 సంవత్సరాలలోపు యువతి యువకులు పాల్గొనవచ్చుని ఈ పోటీలలో అథ్లెటిక్స్ 100మిటర్ల,400 మీటర్ల,కబడ్డి ,ఖో ఖో ,వాలీబాల్ యువతి,యువకులకు వేరు వేరుగా నిర్వహిస్తామని ఫుట్బాల్ పురుషులకు మాత్రమేనని ఈ కమిటీకి చైర్మన్ గా ఎంపిపి,కన్వినర్గా ఎంపిడిఓ సభ్యులు జడ్పిటిసి,ఎంఆర్ఓ, ఎంఈఓ ,జిహెచ్ఎసి,పిడి,పెట్స్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉంటారని అన్నారు.మండల స్థాయిలో జరిగే చీఫ్ మినిస్టర్ కప్ '2023 క్రీడలలో యువతి ,యువకులు అధిఖ సంఖ్యలో పాల్గొనే విధంగా వారి ప్రోత్సహించాలని తెలిపారు.15వ తేది ఉదయం 9గంటలలోపు ఎంట్రి ఇచ్చిన టీంలకు మాత్రమే ఆడుటకు అవకాశం ఉంటుందని ఆసక్తిగల క్రీడాకారులు మీ ఊరు పేరు పైన మీ జట్టును నమోదు చేసుకోగలరని మండలంలోని జడ్పిహెచ్ఎస్ గ్రౌండ్లో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని మరింత సమాచారం కోసం మల్లేష్ పిఈటి ఖానాపూర్ 9652094142,పాండు పిఈటి జడ్పిహెచ్ఎస్ చంద్రదన -9505145292 రఘుమారెడ్డి పిడి జడ్పిహెచ్ఎస్ తలకొండపల్లిలను సంప్రదించాలని పేర్కొన్నారు.

కందుకూరు మండలంలో

10 వతరగతి పరీక్షలలో ఉత్తీర్ణత 67 శాతం నమోదు

కందుకూరు, మే 10, ప్రభాతవార్త: కందుకూరు మండలంలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల ఉత్తీర్ణత 67 శాతం ఉన్నట్లు మండల విద్యాశాఖ తెలిపింది. మండలంలో 13 ప్రభుత్వ రంగ పాఠశాలలు, 4 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 2022-23 సంవత్సరంకు గాను 692 మంది పరీక్షలు రాయగా 495 మంది ఉత్తీర్ణత సాదించారు. కందుకూరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పూజశ్రీ, నేదునూరు అదర్షపాఠశాలకు చెందిన కుమ్మరి వర్ష 9.7 జిపిఎ సాదించారు. మొత్తంగా పదవతరగతి ఉత్తీర్ణతలో బాలురకన్నా బాలికలదే ఉత్తీర్ణతా శాతం అదికంగా ఉన్నట్లు తెలిపారు.

10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన గురుకుల పాఠశాల విద్యార్థులు

మొయినాబాద్, మే 10, ప్రభాతవార్త :

మట్టిలో మాణిక్యాలవలే, విద్యారంగంలో ప్రైవేటు పాఠశాలలకు ఏ మాత్రం తగ్గకుండా వాటికంటే దీటుగా తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ప్రభుత్వ పాఠశాల విద్యాలయాలు, ముళ్ల పోదల నుండి మల్లెపువ్వాలు పూసినట్టు, గురుకుల విద్యార్థులు, విద్యారంగంలో ముందుకు సాగుతున్నారు, తెలంగాణ రాష్ట్రంలోని 2023 వ సంవత్సర 10వ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి, ఫలితాల్లో మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామ రెవెన్యూలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థి శశికిరణ్ కు 10/10 మార్కులను సాధించి రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ ప్రతీభను కనబరిచాడు, ఈ సందర్భంగా వారు వార్త పత్రికతో మాట్లాడుతూ అంతమాత్రమే కాకుండా, పాఠశాలలోని అందరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని, మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గురుకుల పాఠశాలలోని 2022,23 వ సంవత్సరానికి విద్యార్థుల మొత్తం 74 మంది పరీక్ష రాయగా అందులో 72 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారు, మొత్తంగా 96 శాతం ఉతీర్ణత రావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ వై. సత్యనారయణ, సంతోషం వ్యక్తం చేశారు, 10/10 మార్కులు సాధించిన శశికిరణ్ను ప్రత్యేకంగ అభినందించారు, ప్రభుత్వ సహకారంతో గురుకుల పాఠశాలల్లో మంచి నాన్యమైన విధ్యాభోధనలు అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు, ప్రత్యేకంగా విద్యార్థిని గురుకులాల కార్యదర్శి రోనాల్డ్ రోస్ అభినందించారు, అదే విధంగా పాఠశాల మొత్తంగా మంచి ఉతీర్ణతను తీసుకురావడానికి కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు, రాష్ట్ర వ్యాప్తంగా మంచి ర్యాంక్ సాధించి, మొయినాబాద్, మండలానికి మంచి పేరుతెచ్చిన శశికుమార్ పట్ల పలువురు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు.

మండలంలోని చిల్కూర్ గురుకుల పాఠశాల

మండలంలోని శంకర్పల్లి గురుకుల బాలికల పాఠశాలలో 96 శాతం ఉతీర్ణత

మొయినాబాద్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వెనకాల ఉన్న తెలంగాన సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2023 సంవత్సరం 10వ తరగతి విద్యార్థినీలు మంచి ఫలితాలను సాధించారు, మొత్తంగా పాఠశాలలోని 78 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 75 మంది విద్యార్థులు మంచి అత్యుత్తమ ఫలితాలను సాధించారు, మొత్తం ఉతీర్ణత శాతం 96 శాతంగా ఉంది, ఇందులో మంచి ప్రతీభను కనబర్చిన విద్యార్థినీలు, ఎ.స్మరితి 10/9.5, బి.స్పంధన 10/9.3, నవ్యశ్రీ 9.3, వై. గౌతమి 9.2 గ్రేడ్ను సాధించారు, విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల ప్రన్సిపాల్ జయమ్మ, మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు, వారి పాఠశాల యొక్క ఉతీర్ణత పట్ల, సంతోషం వ్యక్తం చేశారు.

ఆమనగల్లులో వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న టీడీపీ నేత యాదిలాల్

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతు కష్టాలు

ఆమనగల్లు, మే10, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి చూపడంతోనే నేడు రైతుకు కష్టాలు ఎదురౌతున్నాయని టీడీపీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ, ప్రముఖ న్యాయవాది అండేకర్ యాదిలాల్ అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలు రైతుకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుస్తలేవని, కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు లేక రైతు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఆమనగల్లు పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం టీడీపీ నేత యాదిలాల్ సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులు, కష్టాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నా ప్రభుత్వం ఎందుకు సరైన వసతులు కల్పించడంలేదని, ధాన్యం తడిసి మొలకెత్తుతున్న ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. విక్రయించడానికి తెచ్చిన ధాన్యం వర్షాల నుండి కాపాడుకోవడానికి రైతు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు పేరుతో మిల్లర్లు దోపిడి చేస్తున్నారని, నిలువలు పేరుకుపోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం రైతుకు శాపంగా మారిందన్నారు. అందుకే తక్కువ ధరకు రైతు తమ ధాన్యం అమ్ముకుంటున్నారని యాదిలాల్ ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించి మద్దతు ధరలు లభించేలా చర్యలు చేపట్టాలని యాదిలాల్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనలకు పోకడలకు పొంతన లేకుండా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఖాదర్, వెంకటేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి మే10,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాలలో భాగంగా గణపతిపూజ,గోపుపూజ,స్వస్తి వాచక,రక్షాబంధనము,ఆచార్యది,పృథ్వి గ్గరణము,పంచగవ్య ప్రశాణం,దీక్ష దారణ,త్యాగశాల ప్రవేశం,షోడశ స్తంభ పూజ, నాంది అఖండ దీపారాధన,కర్కరిష్టాపన,యోగిని వాస్తు,క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్రాది,మంటపరాధన,మూలమంత్ర జపములు,అగ్నిమతనము,అగ్ని ప్రతి ష్ట,అంకురార్పణ,జలాధివాసం,ప్రదోష పూజ,మంగళహారతి, మంత్రపుష్పం, వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మంజుల దంపతులు పూజలు నిర్వహించారు.మూడు రోజుల పాటు కొనసాగే ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దయానంద్,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు.ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ లలిత జ్యోతయ్య, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,ఎంపిటిసి హేమరాజ్,

రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పద్మ నరసింహ,ఉప సర్పంచ్ పద్మ అనీల్, డైరెక్టర్లు శేఖర్ యాదవ్,ఉప్పల అఖిల్,అనిల్,అర్చకులు నరసింహ శర్మ,మురళీ కృష్ణ,శర్మ నాయకులు,తిరుపతి ముదిరాజ్,తుమ్మ నరసింహ,విట్టల్,పెరుమాండ్ల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

శంకర్పల్లి మండలంలో 10వ తరగతి ఫలితాల్లో నారాయణ పాఠశాల ప్రభంజనం

శంకర్పల్లి మే, 10, ప్రభాతవార్త :

బుధవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన 10 తరగతి ఫలితాల్లో శంకరపల్లి మండలంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతీభను చాటి, ప్రభంజనం సృష్టించారు, ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ దివ్య మాట్లాడుతూ శంకర్పల్లి మండలంలో మా పాఠశాలలో మంచి ర్యాంకులను మా విద్యార్థులు తీసుకోచ్చినందుకు చాల సంతోషంగా ఉందన్నారు, విద్యార్తులకు మంచి నాన్యామైన విద్యాను అందించి, మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో భోదనలు చేయడం ద్వార మంచి ఫలితాలను సాధించామని తెలిపారు, 100 శాతం ఉతీర్ణులు కావడం పట్ల ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు, ప్రిన్సిపాల్ దివ్య మొత్తంగా పాఠశాలలోని చార్మిని అనే విద్యార్థిని 10/10 శాతం గ్రెడ్ను సాధించి పాఠశాలలో టాపర్గా నిలిచిందన్నారు, చార్మినికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు,మంచి అత్యుత్తమ ఇంకా మండ ల స్థాయిలో ప్రతీభ కనబరిచిన, అనీల్ కుమార్ 9.8/10, స్ఫూర్తి 9.5, తేజస్వి ని, 9.5, తరుణాభ్యేగం 9.5 గా నిలిచి మండల స్థాయిలో మంచి ఫలితాలను సాధించినందుకుగాను వారిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

దెబ్బతిన్న మేడిపల్లి - నానక్నగర్ తాడిపత్రి రహదారి

దెబ్బతిన్న రహదారి దృశ్యం

యాచారం, మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని మేడిపల్లి నుండి నానక్నగర్, తాడిపత్రి గ్రామాలకు వెళ్లే దారిలో గత సంవత్సరం కురిసిన భారీ కల్వర్టు, రహదారి కొట్టుకుపోయాయి. సంవత్సర కాలంగా సంబంధిత ఆర్అండ్బి అధికారులు పట్టించుకోవడం లేదని, మళ్లీ వర్షాలు కురిస్తే కల్వర్టు, రహదారి పూర్తిగా దెబ్బతిని రాకపోకలు నిలియిపోయే ప్రమాదం ఉందని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే సంబంధిత ఆర్అండ్బి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టి రహదారి, కల్వర్టు పునర్నిర్మించాలని దంతుక పెద్దయ్య కోరుతున్నారు.

పది ఫలితాల్లో మెరిసిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల బాలికలు

ఇబ్రహీంపట్నం, మే 10, ప్రభాతవార్త:

పదవ తరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల బాలికలు ప్రభంజనం సృష్టించారు.మండలంలోని రాయపోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గోదల నిమ్మి,సాంఘీక సవక్షమ గురుకుల పాఠశాల విద్యార్థినీలు సిందూజ,వర్షితలు 10 జిపిఎ సాదించచి మండలంలోనే ముందంజలో ఉన్నారు.మండలంలోని పోచారం ప్రభుత్వ పాఠశాల వంద శాతం ఉత్తిర్ణతతో ముందజలో ఉంది.శేరిగూడ ప్రభుత్వ పాఠశాల,ఇబ్రహీంపట్నం బాలికల ప్రభుత్వ పాఠశాలల్లో ఇద్దరు చోప్పున 9.8 జిపిఎ సాదించారు.బొంగుళూర్ తెలంగాణ మోడల్ పాఠశాలలో ఇద్దరు,చర్లపటేల్గూడ,ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలల్లో ఇద్దరు చోప్పున 9.7 జిపిఎ సాదించారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 88శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణతులయ్యారు.

సిఎం అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను ప్రకటించడం హర్షనీయం

ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకుంటున్న బిఎస్పి నాయకులు

ఇబ్రహీంపట్నం, మే 10. ప్రభాతవార్త:

బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను తెంలంగాణ బరోస సభలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన ఆ పార్టీ అదినేత్రి మాయావతికి నియోజకవర్గ అధ్యక్షులు గ్యార మల్లేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బుదవారం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి,స్వీట్లు పంచుకోని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక తహసీల్ధార్ కార్యాలయం ఎదుట పదమూడు రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయితీ కార్యదర్శిలకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇసి మెంబర్ బోల్ల గణేష్,జిల్లా ఇంచార్జి గ్యార జగన్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు ధార యాదగిరి,రఘుపతి,శాంత తదితరులున్నారు.

15 నుంచి సిఎం కప్ క్రీడా పోటీలు

-క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే సిఎం కప్

-ఎంపిపి అనురాధరమేష్

పెద్దేముల్, మే 10, ప్రభాతవార్త:

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించేందుకు కేసిఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని యంపిపి టి.అనురాధ రమేష్ అన్నారు. బుదవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యంపిపి టి.అనురాధ, యంపిడిఓ లక్ష్మప్ప, మండల విద్యాదికారి వెంకటయ్య గౌడ్, ఎస్ఐ అన్వేష్రెడ్డి ,పీఈటీలతో చర్చించారు. ఈ సందర్భంగా యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ ఈ నెల 15(సోమవారం) నుంచి 17వ తేది వరకు చీఫ్ మినిష్టర్ కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రీడలలో భాగంగా వాలిబాల్, కబడ్డీ, ఖో-ఖో, పుట్బాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పురుషులకు, మహీళలకు వెర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని, 15 నుంచి 36 సంవత్సరాల వయసు గలవారు క్రీడలలో పాల్గొనాలని అన్నారు. క్రీడలను మండల స్థాయి కమిటి అధ్వర్యంలో పెద్దేముల్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గలవారు తమ టీము వివరాలను యంఆర్సి కార్యాలయంలో ఈ నెల 13వ తేది వరకు నమోదు చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న యంపిపి అనురాధరమేష్

కందుకూరు ఎంపిఓగా బాధ్యతలు స్వీకరించిన కళ్యాణీ

కందుకూరు, మే 10, ప్రభాతవార్త: కందుకూరు ఎంపిఒ గా పి కళ్యాని బుదవారం పదవీ బాద్యతలు స్వీకరించారు. కళ్యాని జిల్లా పరిదిలోని ఫరూక్నగర్ మండలం నుండి ఇక్కడకు రాగా ఇక్కడ ఇప్పటివరకు పనిచేసిన విజయలక్ష్మి కొత్తూరు మండలానికి వెళ్లారు.

నందిగామలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

-ఎమ్మెల్యేను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

నందిగామ వద్ద ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచ్ ,తదితరులు

నందిగామ మే10,ప్రభాతవార్త :

నందిగామ మండలంలోని అన్ని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బుధవారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 44వ బైపాస్ జాతీయ రహదారి నందిగామ వద్ద అన్ని గ్రామాల సర్పంచ్లు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలబోకేలు ఇచ్చి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం షాద్నగర్లో నిర్వహించని మేగా రక్తదాన శిబిరానికి భారీ సంఖ్యలో తరలివెళ్లారు.ఈ వేడుకల్లో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్ ,సీనియర్ నేతలు తాండ్ర గోపాల్ రెడ్డి,విక్రం శర్మ,సర్పంచ్లు జెట్టకుమార్ ,గొవింద్ అశోక్ ,స్వామి జెట్టావత్ రాజు నాయక్,ఎనుగొండ రమేష్ గౌడ్,చంద్రారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కిషన్ నాయక్,గోపాల్ నాయక్,గోవు నర్సింలు యాదవ్,ఆవుల ఆంజనేయులు,నేరెళ్ల బాల్ రెడ్డి,ఈశ్వర్, తుప్పుడు నర్సింలు,ఎండి రియాజ్,ఇసాక్,కొర్న నర్సింలు,పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కందుకూరు, మే 10, ప్రభాతవార్త:

సిఎం సహాయనిది పేదలకు బరోసాను అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు జెడిపిటిసి పేర్కొన్నారు. బుదవారం ఎంపిడిఓ కార్యాలయంలోని తన చాంబర్లో సరస్వతి గూడ గ్రామానికి చెందిన కె శంకర్, కె రాములుకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్తానిక ప్రజా ప్రతినిదులు సర్పంచ్ రాములు, ఎంపిటిసి యాదయ్య, పిఎసిఎస్ వైస్ చేర్మెన్ జి విజయేందర్రెడ్డి లతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అనారోగ్య సమస్యలతో బాదపడుతు వైద్యానికి పెద్దమొత్తంలో ఖర్చు అయిన వారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా కొంతవరకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిఎంఆర్ఎఫ్ లబ్దిదారుల సంఖ్య పెరిగిపొయిందని ప్రజలు ఈ అవకాశాన్ని బాగా ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. పేద ప్రజలకు మంచి అవకాశమని సకాలంలో స్పందించి ఈ అవకాశాన్ని అవుసరమైన వారు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటి చేర్మెన్ యస్ సురేందర్రెడ్డి,దేశంక్రిష్ణారెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

బెస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానం

విద్యార్థులను సన్మానిస్తున్న స్థానికులు

శంషాబాద్ మే10 ప్రభాతవార్త :

పదవతరగతిలో 9.5 మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకులు పొందిన తొండుపల్లికి చెందిన మంద పావనిని స్థానికులు బుధవారం ఘనంగా సన్మానించారు.తొండుపల్లి గ్రామానికి చెందని పావన్ శివాజీ విద్యాపీఠ్ స్కూల్లో చదువుతూ పదవ తరగతి పరీక్షలు రాసింది.ఆమెకు 9.5 మార్కులు రావడంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బక్క రత్నం విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ హరిప్రసాద్ను శాలువా పూలమాలలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బక్క శ్రీకాంత్,ఎంఆర్పిఎస్ జిల్లా నాయకుడు రాచమల్ల నరిసింహ,మంద రవి,బక్క శివ రాజు,పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మొండిగౌరెల్లి మాజీ సర్పంచ్ నర్సింహయ్య యాదవ్



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్తో మాజీ సర్పంచ్ నక్క నర్సింహ యాదవ్

యాచారం, మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు నక్క నర్సింహయ్యయాదవ్ బుధవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి చింతకింది చక్రపాణి, మండల అధ్యక్షుడు గౌర నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి జోగు కృష్ణ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు జక్క రాంరెడ్డి, ఉపసర్పంచ్ నక్క మహేందర్ యాదవ్, కొండాపురం యాదయ్య, నారిమల్ల యాదయ్య, దేవరకొండ యాదయ్య, నర్రె యాదగిరి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

ఆమనగల్లు, మే10, ప్రభాతవార్త:

ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్

బిజెపి ఓబిసి మోర్చా చేవెళ్ల మండల అధ్యక్షుడిగా కుమార్‌గౌడ్

-ఉద్యోగులను బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు

-చేవెళ్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి

బిజెపి ఓబిసి మోర్చా చేవెళ్ల మండల శాఖ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి

చేవెళ్ల, మే 10, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా చేవెళ్ల మండల అధ్యక్షుడుగా బోబ్బిలి కుమార్‌గౌడ్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా చేవెళ్ల మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యక్షుడులుగా సత్యం, గోపాల్, శంకరాచారి, ప్రవీణ్ చారి, ప్రధాన కార్యదర్శిగా జి.రమేష్, రాములు, కార్యదర్శులుగా శ్రీశైలం, సంతోష్,శ్రీను, క్రిష్ణాలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నకోవడం జరిగిందని చేవెళ్ల అసేంబ్లీ ఓబిసి కన్వీనర్ వెంకటేష్‌గౌడ్, చేవెళ్ల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి,బిజెపి మండల శాఖ కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి చేవెళ్ల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్గిగా విఫలమైందదన్నారు. వారి న్యాయమైన సమస్యలను తీర్చాలని, ఉద్యోగులను బెదిరింపులకు పాల్పడుతున్న ప్రభుత్వంకు గుణపాఠం తప్పదన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

బొంరాస్‌పేట్,మే10,ప్రభాతవార్త ః

కొడంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన వైద్యఖర్చుల కోసం గురుకుంట సురేష్‌రెడ్డికి 1లక్ష 25వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే అందించారు.ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రవేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రిసహాయనిధి ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి,రైతుబంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి,టీటీ రామునాయక్,యుత్ నాయకులు మహేందర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మొండిగౌరెల్లిలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారుడికి అందజేస్తున్న దృశ్యం

యాచారం, మే 10 ప్రభాతవార్త

పేదింటి కళలను సాకారం చేస్తూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన గోరేటి ముత్యాలుకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద మంజూరైన రూ. 20 వేల చెక్కును బుధవారం గ్రామ సర్పంచ్ బండమీది కృష్ణ మాదిగ లబ్దిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కట్టెల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు దేరంగుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు తాం డ్ర అంబేద్కర్, ఉపాధ్యక్షుడు దేవరకొండ శివ, ప్రధాన కార్యదర్శి కొలను జంగారెడ్డి, మండల ప్రచార కార్యదర్శి తాండ్ర శివలింగం, సోషల్ మీడియా కన్వీనర్ చెట్టిపల్లి రాజు, సీనియర్ నాయకులు బోరిగ యాదయ్య, గొరోజు శ్రీనివాస్‌చారి, బంటి యూత్ ఫోర్స్ నాయకులు మండల బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిఎం కప్ క్రీడలకు పేర్లు నమోదు చేయించుకోవాలి

-సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి

యాచారం, మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు సీఎం కప్ క్రీడల కింద క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16-36 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పోటీలు నిర్వహించి సీఎం కప్ అందిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో విజేతలకు ప్రథమ బహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి రూ. 75 వేలు, తృతీయ బహుమతి రూ. 50 వేలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కబడ్డి, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, ఫుట్‌బాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు నేడు ఉదయం వయస్సు నిర్ధారణ పత్రాలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దోమ.మే 10 ప్రభాతవార్త : మండల పరిదిలోని దోమ, దాదాపూర్,గుండాల్ గ్రామాలలో బుదవారం నాడు ప్రభుత్వ వరిదాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంబించారు.ఈ సందర్భంగా దోమలో డిసిఎంఎస్ సంస్థ ద్వారా, దాదాపూర్ లోగుండాల్ గ్రామములో పిఎసిఎస్ ద్వారా రైతులు పండించిన వరి దాన్యం కొనుగోలు చేయనున్నారు.వరి దాన్యంకొనుగోలు కేంద్రాలు ప్రారంబించినప్పటికి రైతులకు సరిపడ వెంటనే ఖాళీ సంచులు అందించాలనిమండల రైతులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో దోమలో జడ్‌పిటిసి నాగిరెడ్డి,సర్పంచ్ రాజిరెడ్డి, వైస్‌యంపిపిమల్లేశం,మండల రైతుసమన్వయ అధ్యక్షులు బి.లక్ష్మయ్య,ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్,పిఎసిఎస్ చైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి,మండల వ్యవసాయ అదికారి ప్రభాకర్‌రావు,ఎయివో కావ్య,మాజి యంపిపి రాజగోపాలాచారి, నారాయణ, యాదయ్య,దాదాపూర్‌లో సర్పంచ్ క్రిష్ణ,యంపిటిసి నర్సిములు, వెంకటయ్య,మల్లేపల్లి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

దోమలో దాన్యం కేంద్రాన్ని ప్రాంభిస్తున్న నాయకులు

రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే : మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ మే10,ప్రభాతవార్తః

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కాబోయే ఎమ్మెల్యేను కూడా నేనే అని మంత్రి మల్లారెడ్డి జోష్యం చెప్పారు.బుధవారం దేవరయంజాల్ పరిధిలోని ఎంఎస్ఆర్ కాన్వెంషన్‌లో జరిగిన మేడ్చల్ నియోజకవర్గం ,గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధినాయకత్వంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు.సంక్షేమ పథకాలు సాధించిన నాటి నుండి అన్న రంగాల్లో పురోగతి సాధించి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణ రూపుదిద్దుకుందన్నారు.కేవలం మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడమే బిజేపి పనిగా పెట్టుకుందన్నారు. తెలంగాణలో అమలు చేసి పథకాలు దేశంలో ఎక్కడా లేవని,దమ్ముంటే బిజేపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు చేసి చూపించాలన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలన్నారు.మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ

చైర్మన్ భాస్కర్ యాదవ్,జడ్పివైస్ చైర్మన్ వెంకటేష్,మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్ ,కౌన్సిలర్లు మల్లిఖార్జున ముదిరాజ్,పెంటయ్య,బాలరాజ్ జైపాల్ రెడ్డి,వీణ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ,వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి,కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రణదీప్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుచ్చయ్య చారి, మాజీ సర్పంచ్ స్వామి,రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

అంగడి చిట్టంపల్లిలో అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

అంగడి చిట్టంపల్లిలో జరిగిన శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి తదితరులు

ఫూడూరు, మే 10, ప్రభాతవార్త ;

పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామ శివాలయం వార్షిరోత్సవాల్లో భాగంగా బుధవారం వేదపండితుల మంత్రోత్సరణల మధ్య పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం రుద్రాభిషేకము,సహస్ర పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనీల్‌రెడ్డి వేరువేరుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వాహణకోసం డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి రూ.51 వేలు విరాళం అందజేశిన అనంతరం మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మ్రొక్కులు తీర్చుకున్నారు.రాత్రి సమయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీరాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో ఆలయం ఆవరణం అంతా శివనామ స్మరణతో మార్మోగింది.ఆలయ కమిటీ అద్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా,ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఎంపిపి మల్లేశం,సర్పంచ్ జయమ్మదాస్,ఎంపిటిసి నాగమణి విఠలయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీశైలంగౌడ్,వివిధ పార్టీల నాయకులు గంగాధర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, యాదవరెడ్డి,రమేష్,తదితరులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

-స్వామివారిని దర్శించుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి

చరిత్ర వక్రీకరిస్తే తెలంగాణ కలాలు ఊరుకోవు

-తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

పచ్చగా ఉన్న రాష్ట్రంలో మతచిచ్చుపెట్టి మంటలను లేపాలని చూసే శక్తులను తిప్పికొట్టడానికి సాహిత్య సాంస్కృతిక రంగాలు కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు.మతసామరస్యాన్ని,లౌకికతత్వాన్ని ప్రభోదించే సాహిత్య ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.వికారాబాద్ జిల్లా అనంత గిరి శ్రీ అనంత పద్మనాభ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన జిల్లా కవులు రచయితల సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అనంత సాహిత్య సాంస్కృతిక వేదికను జూలూరు ప్రారంభించారు.అదే వేదికపైఅనంత సాహిత్య సంఘం లోగోను కూడా ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మతఘర్షణలకు తావులేని తెలంగాణ నేల చారిత్రక వారసత్వాన్ని చెక్కుచెదరకుండా కాపాడవలసిన బాధ్యత సాహిత్య రంగంపైననే ఉందని పేర్కొన్నారు.మతకుల ఆధిపత్యాల నుంచి దేశాన్ని రక్షించటానికి తెలంగాణ తనవంతు పాత్రను పోషిస్తుందన్న విశ్వాసాన్ని జూలూరు వ్యక్తం చేశారు..జిల్లాలో ఉన్న కవులు రచయితల సంఖ్య గర్వకారణంగా ఉందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అభినందించారు.జిల్లా చరిత్రను జిల్లా సాంస్కృతిక కళా నైపుణ్యతను కవులు,

కళాకారులు చాటి చెప్పాలని అన్నారు.ఈ పని చేయడానికి ముందుకు వచ్చిన అనంత సాహిత్య అకాడమీ సంస్థకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాల్గొన్న రాష్ట్ర స్థాయి కవులు సాహితివేత్తలను సన్మానించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ పురస్కార తొలి గ్రహీత అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య,ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వాచార్యులు ఎం.బాగయ్య,కవి,నర్సింలు గుప్తా,ప్రముఖ కథారచయిత దోరవేటి,తదితరులు పాల్గొన్నారు.

ఎమరాల్డ్ పార్కు ఓనర్స్ అసోసియేషన్ నుండి రక్షించాలని బాధితుల మొర

అన్నోజిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమరాల్డ్ కాలనీ ప్లాటు యాజమానులు.

ఘట్‌కేసర్ రూరల్, మే 10, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ పరిధిలోని ఎమరాల్డ్ పార్కు కాలనీలో నివాసం ఉంటున్న కొందరి ప్లాట్లకు తాగునీటి వసతి, డ్రైనేజీ వసతి లేకుండా స్థానిక అసోసియేషన్ వారు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నోజిగూడలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమరాల్డ్ కాలనీ వాసులు ఎం. రామకృష్ణ చారీ, పి. శ్రీనివాస్ రావు తదితరులు మాట్లాడుతూ ఎమరాల్డ్ పార్కు ఓనర్స్ అసోసియేషన్ పేరిట ఏర్పాటు చేసిన కార్యవర్గ సభ్యులు తమను పలు విధాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. 2008 లో ఏర్పాటు అయిన ఎమరాల్ట్ ప్లాట్లు దశల వారిగా బిల్డర్ వద్ద నుండి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాలనీ పేరిట ఏర్పాటు చేసిన అసోసియేషన్ వారు నెల నెల మెయింటెన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తూ ఎలాంటి ఆదాయ వ్యయాలు చూపకుండా అసోసియేషన్ ప్రతినిధులు నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్లాటు యాజమానులు మెయింటెన్స్ డబ్బులు చెల్లిస్తున్నా వాటి వివరాలు చూపకుండా నిధులు దుర్వినియోగం చేస్తున్నారని మెయింటెన్స్ చెల్లించని వారిపై దౌర్జాన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై తమ ఇండ్లపై దాడులకు పాల్పడుతున్న అసోసియేషన్ సభ్యుల్లో కొందరిపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అసోసియేషన్ ఆదాయ వ్యయాలపై వివరాలు అడిగిన వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతూ ప్లాటుకు తాగునీటి వసతి లేకుండా చేయడం, డ్రైనేజీ వ్యవస్థను మూసి వేయడం, పార్కింగ్ స్థలాల విషయమై తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్‌కు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు ఏర్పాటు చేయడం లేదు. ఒక్కరైనా ఆఫీస్ బేరర్లు లేకుండా తమ ఇష్టానుసారం ప్లాటు ఓనర్స్ నుండి డబ్బులు వసూలు చేస్తూ ఇదేమిటని ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపుగా వేధింపులకు దిగుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయమై పోచారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కరం కాలేదని అన్నారు. తమ ప్లాట్లలో నివాసం ఉండనీయకుండా తమకు మన:శాంతి లేకుండా అసోసియేషన్ సభ్యులు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయమై పోచారం మున్సిపల్ చైర్మన్‌తో పాటు కమిషనర్‌లు చొరవచూపి సమస్యను పరిష్కరించాలని ఎమరాల్డ్ ప్లాటు యాజమానులు పత్రిక ముఖంగా మొరపెట్టుకున్నారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న వారిలో ప్లాటు యాజమానులు ఎం. రామకృష్ణ చారీ, పి. శ్రీనివాస్ రావు, హరిశంకర్ శ్రీవాస్తవ్, కరణ్, వెంకట్‌నారాయణ తదితరులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు బార్ అసోషియేషన్ సభ్యుడిగా జగన్

ఆమనగల్లు, మే10, ప్రభాతవార్త: భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బార్ అసోషియేషన్ సభ్యుడిగా హెల్త్ విక్టిం‌మ్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది ఉడుతల జగన్ నియమితులయ్యారు. సుప్రీంకోర్టు 12 మంది న్యాయవాదుల మద్దతుతో బార్ అసోషియేషన్‌లో సభ్యుడిగా ఆయనకు స్థానం లభించింది. బార్ కౌన్సిల్ అసోషియేషన్ ద్వారా అసోషియేషన్ సభ్యుడిగా జగన్ బుధవారం సర్టిఫికేట్ అందుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలం అప్పరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉడుతల జగన్ న్యాయవాది వృత్తితో విశేష సేవలందిస్తూ పేరుగాంచారు. అంతేకాకుండా 2016 నుండి ప్రైవేటు ఆసుపత్రుల బాధితుల సంఘం తరపున ఆయన పేదలకు పలు రకాల సేవలందిస్తున్నారు. 2022 డిసెంబర్‌లో హైకోర్టు అసోషియేషన్ సభ్యునిగా నియమితులయ్యారు. బార్ అసోషియేషన్ సభ్యునిగా ఎన్నుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జగన్ ధన్యవాదాలు తెలిపారు. న్యాయ వ్యవస్థ చట్టాలపై అవగాహన కల్గించేందుకు కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. కాగా సుప్రీంకోర్టు బార్ అసోషియేషన్ సభ్యునిగా ఎన్నికకావడం పట్ల కల్వకుర్తి నియోజకవర్గంలోని పలువురు న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలు జగన్‌కు అభినందనలు తెలిపారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

-బీమా చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



మృతుల కుటుంబాలకు భీమా చెక్కులను అందజేస్తున్న తిరుపతిరెడ్డి

కొడంగల్,మే 10ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.బుధవారం స్థానిక పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ సభ్యత్వం చేసుకొని ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద భీమా కింద రూ.2లక్షలు చోప్పున 5 కుటుంబాలకు రూ.10లక్షల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం,బలగం అన్నారు.అంతేగాక పార్టీకి పట్టుకొమ్మలు,సైనికుల్లా పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటూ అన్ని విధాలుగా అదుకుంటామన్నారు.అనంతరం దుద్యాల గ్రామానికి చెందిన కర్నె అశోక్ పార్టీ సభ్యత్వం పొంది ఇటీవలే మరణించడంతో ఆయన కుటుంబానికి రూ.2లక్షల చెక్కును అందజేశారు.అలాగే దుద్యాల మండలం చిలుముల్‌మైలారం గ్రామానికి చెందిన బాలకిష్టయ్య,దౌల్తాబాద్ మండలం బిచ్చాల్ గ్రామానికి చెందిన బొందెలి కిరణ్‌కుమార్,కొడంగల్ మండలంలోని హస్నాబాద్‌కు చెందిన బోయిని శామమ్మ,కొడంగల్ మండలంలోని ఊడిమేశ్వరం గ్రామానికి చెందిన యాలాల లక్ష్మీ కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి రూ.2లక్షలు చోప్పు రూ.10లక్షల చెక్కులను మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఎండీ.యుసూఫ్,నందారం ప్రశాంత్,కొడంగల్ నయ్యాం,అనంద్‌రెడ్డి,సోమశేఖర్,భీమయ్య,దాము,రాము,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,తార్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత

-ఎస్సై రవిగౌడ్

హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవిగౌడ్

కొడంగల్,మే 10ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించడం బాధ్యతగా భావించాలని ఎస్సై రవిగౌడ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని చిట్లపల్లి స్టేజీ సమీపంలో హెల్మెట్ ధరించడంపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగిన పక్షంలో ప్రాణాపాయ స్థితినుంచి సురక్షితంగా బయటపడే అవకాశం ఉంటుందన్నారు.రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది హెల్మెట్ ధరించక పోవడంతోనే తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదాల్లో శరీరంలో ఏదైనా అవయవాలు కోల్పోయినా నయం చేసుకోవచ్చని,కానీ హెల్మెట్ లేకపోవడంతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని,ఇందుకుగాను ప్రతి ఒక్కరు ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్‌ను ధరించాలని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.అనంతరం ప్రయాణ సమయంలో హెల్మెట్‌ను ధరిస్తామని ద్విచక్ర వాహనదారులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం

గుడి నిర్మాణానికి విరాళం అందిస్తున్న మనోహర్‌రెడ్డి

దోమ.మే 10 ప్రభాతవార్త :

మండల పరిధిలోని గొడుగోనిపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి గుడి నిర్మాణం చేపట్టేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు.గ్రామస్తులందరు కలిసి గుడి నిర్మాణం కోసం సహాయంఅందించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి కోరారు.ఈ విషయంపై బుదవారం నాడు మనోహర్‌రెడ్డి గ్రామములో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి గుడి నిర్మాణం కోసంస్థలాన్ని పరిశీలించారు.గ్రామస్తులందరు కలిసి కట్టుగా ఉండి గుడి నిర్మాణం కోసం చేపట్టాలని గ్రామస్తులకుసూచించారు.తన వంతు సహాయంగా గుడి నిర్మాణం కోసం 50 వేలు గ్రామస్తులకు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమృతఆంజనేయులు,ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్‌బంగ్లయాదయ్య,బిఆర్ఎస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

గోడ కూలి కార్మికుడు మృతి

కీసర,మే10,ప్రభాతవార్తః గోడ కూలి కార్మికుడుమళి చెందిన సంఘటన బుదవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శాస్త్రినగర్ కాలనీలోని ఎంఎంఆర్ ఎక్విప్‌మెంట్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు గన్నవరం వెంకటేశ్వర్లు (58) కంపెనీలో గోడ నాణ్యత లోపం వల్ల కొద్దిపాటి వర్షానికే గోడ కూలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడిది అంధ్రప్రదేశ్ రాష్ట్ర గిద్దలూరు గ్రామానికి చెందినవాడు.కాగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వినగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే కార్మికుడు మృతి చెందాడని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పది పరీక్షల ఫలితాల్లో మెరిసిన జిల్లా విద్యార్థులు

పెద్దేముల్ మండలంలో 31.72 శాతము ఉత్తీర్ణత

పెద్దేముల్, మే 10, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలంలోని ఆయా పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 31.72 శాతము ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాదికారి వెంకటయ్యగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గొట్టపల్లి మాడల్ స్కూల్‌లో 97 మంది విద్యార్థులకు గాను 24 మంది ఉత్తీర్ణత, జడ్‌పిహెచ్ఎస్ పెద్దేముల్ బాలురలో 87కు గాను 44, జడ్‌పిహెచ్ఎస్ పెద్దేముల్ బాలికలలో 36కు 14, జడ్‌పిహెచ్ఎస్ అడ్కిచెర్లలో 14కు 3, జడ్‌పిహెచ్ఎస్ ఇందూరు 44కు 2, జడ్‌పిహెచ్ఎస్ ఇందూరు ఉర్దు మీడీయంలో 12కు 3, జడ్‌పిహెచ్ఎస్ కందనెల్లిలో 48కి 16, జడ్‌పిహెచ్ఎస్ మంబాపూర్‌లో 83కు 15, జడ్‌పిహెచ్ఎస్ మారెపల్లిలో 16కు 5,జడ్‌పిహెచ్ఎస్ తట్టెపల్లిలో 21కి 10, కేజిబివి మారెపల్లిలో 37కు 21 మంది